# రజతోత్సవానికి..దండుగా తరలిరండి



కూకట్‌పల్లి క్యాంప్ ఆఫీస్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులతో టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 23: వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. బుధవారం టెలికాన్ఫరెన్స్ లో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో చర్చించారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కాంగ్రెస్‌పై .. ఏడాది కాలంలోనే ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైంది అన్నారు. అభివృద్ధి పనులు చేయడం లేదని, పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. గతంలో జరిగిన అభివృద్ధి.. ప్రస్తుత ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. 10 ఏండ్లలో చెరువులు, కుంటలు కళకళలాడాలని.. నేడు ప్రాజెక్టులు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, దీంతో ప్రజలు తాగునీరు కోసం, రైతులు సాగునీరు కోసం అల్లాడాల్సిన పరిస్థితి నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 27న వరంగల్ లో నిర్వహించే బహిరంగ సభకు భారీగా ప్రజలను తరలించే బాధ్యతను ముఖ్య నాయకులు తీసుకోవాలని కోరారు. సభకు వచ్చే కార్యకర్తలకు సదుపాయాలు కల్పించాలని కోరారు.

## సభకు దండుగా కదలండి..

బాలానగర్ : బీఆర్ఎస్ 25 ఏండ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా 27న జరుప తలపెట్టిన సభకు వేలాదిగా తరలిరావాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం శోభన కాలనీ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వాల్ పోస్టర్లను విడుదల చేసి, అతికించారు. బీఆర్ఎస్ రజతోత్స వ సభకు వేలాదిగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరయ్యారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలు చేతికల పడ్డాయని తెలిపారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయడానికి రజతోత్సవ సభ దోహద పడుతుందన్నారు. హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిధులు కేటాయించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, శిల్ప గౌడ్, ఉమావతి గౌడ్, బాలమణి, కమలమ్మ, రహేమా, భాగయ్య, అన్వర్ పాల్గొన్నారు.



రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను అతికిస్తున్న కార్పొరేటర్ సతీశ్ గౌడ్



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్



## అనుమతులు లేని హోర్డింగ్‌ల తొలగింపు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో దూలపల్లి కొంపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ప్రకటనల హోర్డింగ్ బోర్డులను హైడ్రా అధికారులు బుధవారం కూల్చివేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా కొందరు నిర్వాహకులు మధ్యవర్తులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు చేస్తూ వ్యాపారంగా మలచుకున్నారని, అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న ప్రకటన హోర్డింగ్ బోర్డులను కూల్చివేసినట్లు హైడ్రా అధికారులకు వెళ్లిన ఫిర్యాదుల మేరకు అధికారులు స్పందించి కొంపల్లిలో రెండు హోర్డింగులు, దూలపల్లిలో మరో రెండు హోర్డింగులు కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణలు..

కొండాపూర్ : శేరిలింగంపల్లి సర్కిల్ – 20 పరిధిలోని శ్రీరాంనగర్ ఏ, బీ బ్లాక్ కాలనీలోని ప్రధాన రహదారులు ఆక్రమిస్తూ ఏర్పాటుచేసిన అక్రమ నిర్మాణాలను బుధవారం టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు సిబ్బందితో కలిసి ఆక్రమణలు తొలగించారు. ప్రజలకు ఇబ్బంది కలిగిన రహదారులను ఆక్రమిస్తూ ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని, ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా సజావుగా సాగిపోయేందుకు ఆక్రమణలతో తొలగింపు ప్రక్రియ నిర్విరామంగా కొనసాగుతుందన్నారు.



## కుంభాభిషేకం, కలశ ప్రతిష్ఠ ఉత్సవాలు



పూజలు చేస్తున్న బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల : చింతల్ డివిజన్, రోడ మేస్త్రీ నగర్‌లోని మధుర మీనాక్షమ్మ దేవస్థానం పునరుద్ధరణ కార్యక్రమం, కుంభాభిషేకం, కలశ ప్రతిష్ఠ ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మన్నె రాజు, పరుష శ్రీనివాస్ యాదవ్, నాగరాజ్ యాదవ్, కె.పి.వెంకటేశ్ గౌడ్, శేఖర్ రావు, ఆకుల ప్రభాకర్, గడ్డం రాజు, కృష్ణ, అంజి, మాసస్వామి, లింగం, డీజీఆర్, కృష్ణ, తంగవేలు, చంద్ర, శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

## గిన్నిస్‌బుక్‌లో చోటు.. అభినందనీయం



కేపీహెచ్‌బీ కాలనీ : కీబోర్డ్ ప్లేయింగ్‌లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే ఎం. కృష్ణారావు అభినందించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన మేడిది లలితకుమారితో పాటు తన ఇద్దరు చిన్నారులు లేషాప్రజ్ఞ, అభిజ్ఞ కలిసి 18 దేశాలకు చెందిన కీబోర్డు సంగీత కళాకారులు పాల్గొన్న కార్యక్రమంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అరుదైన గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ సాధించడం గొప్ప విషయమన్నారు.



కొవ్వొత్తులు ప్రదర్శిస్తూ శాంతి ర్యాలీ చేస్తున్న మోతీ నగర్ నివాసితులు

## దేశంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి

కేపీహెచ్‌బీ కాలనీ : అమాయకులైన ప్రజలను పొట్టన పెట్టుకోవడం బాధాకరమని, ఉగ్రవాద చర్యలను ప్రభుత్వం అణచివేయాలని కూకట్‌పల్లి జనసేన ఇన్‌చార్జి ప్రేమ్ కుమార్ అన్నారు. ఉగ్రవాదుల దాడిలో అమరులైన ప్రజలకు నివాళులర్పిస్తూ.. నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కొల్ల శంకర్, వెంకటేశ్వరరావు, నాగేంద్ర, మహేశ్, ప్రసాద్, శ్రీనివాస్, సూర్య, మోహన్, నవీన్, క్రాంతి, శంకర్రావు, సుబ్బు, అనిత, శిరీష పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

అల్లాపూర్ : పహల్గామ్ ఉగ్రవాడితో యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది. ట్రెక్కింగ్ టూరిస్ట్‌లపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి శాంతి చేకూరాలని ఆశిస్తూ మోతీనగర్ ప్రాంతానికి చెందిన నివాసితులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

అల్లాపూర్ : అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. రాజీవ్‌గాంధీ నగర్ జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అల్లాపూర్‌లోని కాలనీ ల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.



# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా కేసులు పరిష్కారం



వలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేస్తున్న రంగారెడ్డి జిల్లా సెషన్స్ కోర్టు న్యాయ సేవాధికారి పంచాక్షరి

జీడిమెట్ల, ఏప్రిల్ 23 : కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా డబ్బులు, సమయం వృథా చేసుకోకుండా కేసులను పరిష్కరించుకోవచ్చు అని రంగారెడ్డి జిల్లా సెషన్స్ కోర్టు న్యాయ సేవాధికారి సీహెచ్ పంచాక్షరి అన్నారు. బుధవారం సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీలోని లూయిస్ బ్రెయిలీ భవనంలో సర్వజన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మీడియేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. 2023 లో కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రం చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వెళ్లకుండా కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రాలకు వెళ్లి ప్రజలు తమ సమస్యలను రూపాయి ఖర్చు లేకుండా పరిష్కరించుకోవచ్చునని పంచాక్షరి పేర్కొన్నారు. శిక్షణ పొందిన వలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, సూరారం ఎస్సై కృష్ణ, డిజేబుల్ ఆఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు జ్యోతి, స్పందన, వలంటీర్ మాణిక్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సీఐఐ తెలంగాణ చైర్మన్‌కు అభినందనలు



జగద్గిరిగుట్ట : సీఐఐ (కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) తెలంగాణ శాఖ చైర్మన్ గా రంగారెడ్డినగర్‌కు చెందిన పారిశ్రామికవేత్త ఎంపికవడం అభినందనీయమని పలువురు అన్నారు. ఇటీవల ఆ పదవికి ఎంపికైన రాజమల్లు ఫోర్జింగ్ కంపెనీ చైర్మన్ శివప్రసాద్ రెడ్డిని బుధవారం సన్మానించారు. స్పేస్, డిఫెన్స్ రంగాల పరికరాల తయారీతో పాటు గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యా వలంటీర్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల ప్రతినిధులు రామేశ్వర్ రెడ్డి, వెంకట్ రాములు, జయసింహారెడ్డి, వినోద్ జాదవ్, బాలరాజు, శ్రీశైలం, వెంకటేశ్, నరసింహులు గౌడ్ పాల్గొన్నారు.

## రహదారులపై మురుగు పరుగు



మియాపూర్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీల్లో మురుగునీరు రహదారులపై పారుతూ ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. డ్రైనేజీలు, మాన్‌హోల్స్‌ను సరిగా శుభ్రం చేయకపోవటంతో పొంగి మురుగునీరు రహదారుల మీదకి వస్తున్నది. శ్రీనివాస నగర్ కాలనీ, హెచ్ఎంటీ శాతవాహన, అడ్డగుట్ట, ఆదిత్య నగర్ కాలనీల్లో ఈ పరిస్థితి నెలకొన్నది. మురుగు నీటితో దుర్వాసన రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన ప్రాంతాలు మినహా మిగిలిన ప్రాంతాలలో అధికారులు సరైన దృష్టి పెట్టడం లేదని కాలనీవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



## సమస్యలు పరిష్కరించండి



జగద్గిరిగుట్ట : అంజయ్యనగర్ సీ – బ్లాక్ లో మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరారు. బుధవారం కార్పొరేటర్ జగన్ బస్తీలో పరిశీలన చేపట్టారు. స్థానికులు సమస్యలు ప్రస్తావించారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు, ఎలక్ట్రికల్, డ్రైనేజీ పనులు పూర్తి చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బాలయ్య, భీమయ్య పాండు, శంకర్, రాజు, రాము బాబు నరేశ్ పాల్గొన్నారు.

# అండతోనే..అక్రమ నిర్మాణాలు

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తీరుపై తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి. 20 ఫీట్ల రోడ్డులో బహుళ అంతస్తులు అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. కాంగ్రెస్‌కు చెందిన ఓ సీనియర్ నేత తాను చెప్పింది వేగగా భావించిన టౌన్ ప్లానింగ్ అధికారులు శర మామూలుగా నీకింత .. నాకింత అన్న చందంగా అక్రమ బహుళ అంతస్తులు నిర్మాణాల వద్ద వసూళ్లకు తెరలేపుతున్నారని బాహాటంగానే చర్చ సాగుతున్నది.

చింతల్ బస్‌స్టాప్ వీధి హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి వెనకాల ఇరుకుగా ఉన్న రోడ్డులో కనీసం 20 ఫీట్లు లేకుండా ప్రాంతంలో ఓ నిర్మాణదారుడు అపార్ట్‌మెంట్‌ను తలదన్నేలా బహుళ అంతస్తులు నిర్మాణాన్ని చేపట్టాడు. అయితే ఈ నిర్మాణం వెనుక అధికార పార్టీ నాయకుడి అండదండలతో అధికారులకు సయోధ్య కుదిర్చి అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేశారు.

జీడిమెట్ల డివిజన్ ప్రాగా టూల్స్ కాలనీ కమాన్‌వద్ద ఎస్ ప్లస్ టు అనుమతులు పొంది ఐదంతస్తుల అపార్ట్‌మెంట్ అక్రమ నిర్మాణం చేపట్టిన తీరుపై అధికారులకు వచ్చిన ఫిర్యాదులతో బీజేపీ ఎంపీ నుంచి తమకు ఒత్తిళ్లు వస్తున్నాయని ఏం చేయలేమంటూ ఫిర్యాదు దారులకు అధికారులు బహటకంగానే జవాబివ్వడం గమనార్హం.

జీడిమెట్ల గోదావరి హోం కాలనీలో ఓ నిర్మాణదారుడు అనుమతులకు మించి నిర్మాణం చేపట్టడంతో అధికారులు నోటీసులు జారీ చేశారు. దాంతో నిర్మాణదారుడు టీడీఆర్ రూపంలో నిర్మాణాన్ని చేపట్టుకున్నాడనీ చెప్తున్న అధికారులు తీరుకు అనుమతులకు మించి మరో అంతస్తులు చేపట్టడం వెనుక అధికారుల తీరుపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### నోటీసులు జారీ చేసి తప్పకుంటారు..

ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులు అధికారులకు కాసులు పండిస్తున్నాయి. అక్రమ నిర్మాణా దారులకు నోటీసులు జారీ చేస్తారు. కార్యాలయంలో ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకు సిబ్బంది తీరు ప్రతి పనికి ఓ రేటు అంటూ పరిపాలన సాగించడం ప్రజలకు పెను భారంగా మారుతుందని పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా దీనిపై ఉన్నతాధికారులు నిఘా వేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



డీసీ నరసింహకు ఫిర్యాదు చేస్తున్న బాధితుడు రాజ్ కుమార్

### వివాదాస్పద స్థలంలో..

డబుల్ రిజిస్ట్రేషన్ వివాదంగా మారడంతో ఆ స్థలం విషయం ఇది వర్గాల భిన్న భిప్రాయాలపై వివాదాస్పదంగా మారడంతో కోర్టులో కేసు నడుస్తున్నది. ఓ వర్గానికి చెందిన కొందరు అక్రమంగా షెడ్డు నిర్మాణ పనులకు పూనుకున్నారు. మరో వర్గానికి చెందిన బాధితుడు అక్రమ షెడ్డు నిర్మాణ పనులను అడ్డుకోవాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ నరసింహకు బాధితుడు రాజ్‌కుమార్ బుధవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. బాధితులు విలేకరులతో మాట్లాడుతూ.. జీడిమెట్ల డివిజన్ పైపులైన్ రోడ్డు మార్గంలో మయూరి బార్ వెనకాల సర్వే నం. 16లో కొన్నేండ్లుగా 13 వందల గజాల స్థలాన్ని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామన్నారు. భూఆక్రమణదారులు తప్పుడు పత్రాలు సృష్టించి స్థలాన్ని కబ్జా చేసేందుకు పూనుకున్నారన్నారు. కోర్టులో వివాదంగా మారిందని, భూ కబ్జాదారులు తన స్థలంలో అక్రమ షెడ్డు నిర్మాణం చేపడుతున్నారన్నారు. దీనిపై పోలీసులు, అధికారులకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగడంలేదని, అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్డు నిర్మాణం చేపడితే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇదే విషయంపై టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారిని కోరగా పొంతన లేని సమాధానం చెబుతూ తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అక్రమంగా చేపడుతున్న షెడ్డు నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరారు.

### నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



అధికారులు సీజ్ చేసిన భవనం( ఫైల్)

అల్లాపూర్ : నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని మూసాపేట సర్కిల్ –23 టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి రమేశ్ హెచ్చరించారు. గాయత్రి నగర్ ప్లాట్ నం.371 లో భవన నిర్మాణానికి మూడంతస్తులు అనుమతులు తీసుకొని, అదనంగా మరో రెండు అంతస్తులు నిర్మించారు.ఈ క్రమంలో టీజీబీ పాస్ యాక్ట్ 2020 ప్రకారం సదరు నిర్మాణదారులకు షోకాస్ నోటీసు ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు భవనాన్ని సీజ్ చేశారు. అధికారులు భవనానికి వేసిన సీల్ ను సదరు నిర్మాణదారులు తొలగించి నిర్మాణం చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణం చేస్తున్న సదరు భవన యజమానులపై అధికారులు అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి ( కేపీహెచ్‌బీ కాలనీ ) రైతుబజార్‌లో బుధవారం కూరగాయల ధరలు ( కేజీ – రూపాయలు). టమాట 15, వంకాయ 18, బెండ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 23, కాకర 35, బీర 35, క్యాబేజీ10, ఫ్రెంచ్‌బీన్స్ 65, క్యారెట్ 21, కాలీఫ్లవర్ 18, దొండ 23, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 15, క్యాప్సికం 50, ఆలు 25, కీర 18, దోస 18, సోర 12, పొట్ల 15, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 18, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 – 5, మొరంగడ్డ 30, గుమ్మడి 25, నిమ్మకాయలు(12) 60– 70, మునగకాయ(1) 5 – 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 160, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
**ARB No. M/KA 830 of 2024**

**Between:-**
**M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant**
**AND**
**BADDI SATHISH & Others ...Opponents**

**NOTICE**

To,
**O-1 BADDI SATHISH,**
**S/o.Shankar, R/o.Flat No. 501,**
**Sri Nilayam,**
**Raja Rajeshwar Nagar,**
**Kondapur,**
**Hyderabad.**

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**PUBLIC NOTICE**

Under the instructions of my client, **Mr. Prakash Kumar Suthar,** this notice is hereby given to the general public that my client is the owner of the property being Flat bearing No. 311 in Third Floor "Prajay City Apartments" Block No. XII (Municipal No. 8-12/311) with a super built up area of 350 Sft. along with undivided share of land admeasuring 5.67 Sq.Yds. out of Ac. 36.00 gts. in Sy.Nos. 23 (P), 24 and 25, situated at Hafeezpet Village, Serilingampally Mandal and Municipality, Ranga Reddy District, having purchased the same vide Registered Sale Deed bearing Document No. 15255 of 2016, Dated 23-11-2016 from Mrs. Garikapati Lakshmi.

It is informed to the general public that, my client has lost/misplaced the original link title documents of the property i.e., Registered Sale Deed bearing Document No. 12877 of 2004, Dated 20-12-2004 in favour of Mrs. E.T.E. Devamani and Registered Sale Deed bearing Document No. 23 of 2006, Dated 02-01-2006 in favour of Mrs. Garikapati Lakshmi and the same are not available in original with my client.

It is further informed that, any person who has found or who finds the above mentioned Original Title Deeds, may return the same by way of Registered Post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within **15 days** from the date of publication of this notice with relevant documents in support of their claim.

**Sd/- SRIRAM REGANI, Advocate**
Flat No # 307, MNK'S Vittal's Central Court,
New Bhoiguda, Secunderabad, Pin Code # 500 003,
**Contact # 9849781090.**
Date: 23-04-2025


## చలివేంద్రం ప్రారంభం

మియాపూర్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట కూడలిలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బోల్లేపల్లి సీతారామరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రవి కుమార్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.




## సంక్షేమమే ధ్యేయంగా పనులు..

బాలానగర్ : సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ నరసింహయాదవ్ అన్నారు. బుధవారం హస్మత్‌పేట హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి కోటి రూపాయలతో పనులకు శ్రీకారం చుట్టారు. క్రిస్టియన్ల కోసం రూ.20 లక్షల నిధులు, మరో కోటి రూపాయలతో బోయిన్‌చెరువు రిటర్నింగ్‌వాల్ పనులకు శ్రీకారం చుట్టారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈ ఆశ, జలమండలి మేనేజర్ తేజ నాయకులు మేకల హరినాథ్, నియోజకవర్గం మైనార్టీ నాయకులు సయ్యద్ ఎజాజ్, గడ్డం నర్సింగరావు, మట్టి శ్రీనివాస్, జనార్దన్, బిక్షపతి, శివకుమార్ పాల్గొన్నారు.

